

శ్రీరస్తు.





జనార్ధనాష్టకము.

అష్టకము- భైరవిరాగము- త్రిపుటతాళము.

శ్రీమదల మేల్మంగనాయక శింధశయనజనార్దనా।
స్వామినామనవాలకించుము సార్వభౌమదయానిధే॥

పల్లవి॥

పామరుడ హంకారుడనుకదు పాపకర్ముడకుటిలుడను।
తామసుండను నీచుడను దలచనాతరమేమహా॥

జనార్దనాష్టకము

వృషపల్లవి

సోమకుడు వేదములు మ్రుచ్చిలి జొచ్చె నబ్ధిలో దాగినన్।
స్వామి మత్స్యంబయ్యి దనుజుని జంపితివి ప్రఖ్యాతిగాఁ ॥
సురులు అసురులు పాలకడలిని దరువ మేరువ గ్రుంకినన్॥
వరకమఠమయి గిరిని మోసిన పరమ పురుష పరాత్పరా॥
భీకరంబుగ ధరణి నబ్ధిలో నూకగా భర్గాక్షునిన్।
శూకరంబయి వానినణచిన లోకనాయకుడీవె కా॥
హరిని జూపు మటంచు బాలుని అడిగి స్తంభము వ్రేసినన్॥
నరమృగాకృతిదాల్చి దనుజుని నణచితివి నరకేసరీ॥
వడుగువటుడయి బలినిదానముఅడిగితివి మూడడుగులా।
అడుగుకిందన బలిని నణచిన పుడమి గొలిన శ్రీపతీ॥
వార్త కెక్కిన కార్త వీర్యుల వంచుటకు జమదగ్నినయి।
కార్త వీర్యుల నణచి విశ్వము కాచితివి ప్రఖ్యాతిగాన్॥
రావణుడు గర్వించి సురులను రమణులను చెరనుంచగా।
నీవు దశరధ తనయుడై యా రావణుని బోరిగొంటివో॥
అష్టదశ అక్షౌణుల కౌరవుల ప్రాణము బాపశ్రీ।

కృష్ణుడయి జన్మించి శ్రీలను క్రీడనేలిన శ్రీపతీ।

అసుర స్త్రీలను పాత్వామెల్లను అణచుటకు బౌద్ధుండవయి।

బిపథ పాత్ముల వ్రతము జరచిన బిందునాదు కళాత్మకా।

కల్కి తురగము నెక్కి కరముల తళుక్కుబత్తి సాయుధాల్।

గుల్కుచును ఖలులన్వధించిన కల్కినిను ప్రార్థించెదన్।

వురగశైలమునుండిదక్షిణ సురనుద్వంశయుగోనుగూరు।

గ్గిరిని వెలసిన దొరవునిమనే మరువజాల మహాప్రభో।

ధరను జగన్నాథ దాసుడు తలచిశరణ్ణని వేడినన్

వెరవుదీర్చక యున్నవేమయ వేటరాయ మహాప్రభో।

నరులు యీఅష్టకము మరువక స్మరణ జేసిన వారికిన్।

సిరులు నాయువు యిహము పరమును శ్రీని వాసులు

యొసగుటన్।



శ్రీరసు.



భ్రమరాంబాష్టకము.

రవిసుధాకర వహ్నిలోచన రత్నకుండల భూషణీ
పరివిమళంబుగ మమ్ము నేలిన భక్త జన చింతామణీ।
అవని జనులకు కొంగుబంగారైన దైవశిఖామణీ।
శివుని పట్టపురాణి గుణమణి శ్రీగిరి భ్రమరాంబికా॥

సోమశేఖర వల్లభాదరి సుందరీమణి ధీమణీ।
కోమలాంగి కృపాపయోనిధి కుటిలకుంతల ధీమణీ।
నామనంభున బాయకుండెటి నగకులేశ్వరనందనీ।
సీమలోపల వినుతికెక్కిన శ్రీగిరి భ్రమరాంబికా॥

అక్షయంబుగ కాశిలోపల అన్నపూర్ణ భవానివై।
సాక్షిగణపతి గన్నతల్లివి సద్గుణాపతి శాంభవీ।
మోక్షమొసగెటి కనకదుర్గవు మూలకారణశక్తివై।
శిక్ష జేతువు దుర్జనులను శ్రీగిరీభ్రమరాంబికా॥

కలియుగంబున మానవులకూ కల్పతరువై యుండవా
నే యా శ్రీగిరిశిఖరమందున వైభవముగా నుండియూ।
అవనిలోపల భక్తజనులకు నవని దానంబివ్వవా।
జిల్కు-కుంకుమ కాంతిరీతులు శ్రీగిరీభ్రమరాంబికా॥

భూతనాధుని వామభాగము పొందుగా చేకొంటివే।
ఖ్యాతిగా శ్రీశైలమందున ప్రకాశమై నివసించియూ।
పాతకంబులు బారదోలుచు భక్తులను చేకొంటివే।
రజితగిరిపైనుండి వెలసిన శ్రీగిరి భ్రమరాంబికా।

మీరు వెలసిన మీప్రభావము విష్ణులోకమునందునా।
మొల్లవించిన యింద్రలోకము బ్రహ్మలోకము నందునా।
వెలమితో కైలాసమందున మూడులోకములందునా।
చెల్లునమ్మా లోకపావన శ్రీగిరి భ్రమరాంబికా॥

అంగ వంగ [illegible] ఆంధ్ర దేశములందునా।
పాండ్యముగా కర్ణాట [illegible] భూములందునా।
రంగుగా కర్ణాట లాట [illegible] దేశములందునా।
శృంగారా రాజ్యమును ఏలిన శ్రీ[illegible] భ్రమరాంబికా॥

నరున్కి శ్రీగిరి [illegible] బాపనీ।
కరుణతో [illegible] భవానీ।
సత్యమెప్పుడు [illegible]।
శిలలు [illegible] భ్రమరాంబికా॥

ధర [illegible] విన్నవారికి [illegible]।
ఘూర్జరీరాలు [illegible] చూపుమీరా।
యిందునున్నా [illegible] తల్లిని నొప్పుగా భావింపుమమ్మా।
నాందుసంక్షింప గోలద [illegible] భ్రమరాంబికా॥

సమాప్తము.

అగ్రహారపు సూర్యనారాయణ,
బుక్ సెల్లర్, మెయిన్ రోడ్డు,
విశాఖపట్నం.

ప్రకటన.

మావద్ద నున్న [illegible] గ్రంథములు స్వల్పమగు సామానులును [illegible] పంపబడును వి. పి. చార్జి కూలి వారే భరించవలెను.

కుచేలోపాఖ్యానము	నలచరిత్రపదము
గంగావివాహము	యడ్లరామదాసుచరిత్ర
ధర్మాంగదచరిత్రపదము	రామదాసుచరిత్రము
శశిరేఖాపరిణయముపదము	పెద్దదాసుచరిత్రము
సారంగధరచరిత్రపదము	వేమనపద్యములు
రామరావణయుద్ధము	కృష్ణకర్ణామృతము
విరాటపర్వముపదము	రామకర్ణామృతము

యీగ్రంథములు యింకాకావలయు గ్రంథములు యీదిగువ యడ్రసుగలవారి పేర వ్రాసి తెప్పించుకోవలెను.

అగ్రహారపు సూర్యనారాయణ,
బుక్ సెల్లర్, మెయిన్ రోడ్డు
విశాఖపట్నం.

10482